## ధరణితో రైతుల కష్టాలు తీరాయి..



పాలకుర్తి రూరల్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ధరణి పథకంతో రైతుల కష్టాలు తీరాయి. ఒకప్పుడు రైతులు భూముల కోసం చాలా తిప్పలు పడ్డారు. ఒక రైతు భూమి మరో రైతు పేరుపై మారేది. దీంతో బాధిత రైతులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగేది. పట్వారీలు, వీఆర్వోలు తిప్పి తిప్పి చివరికి డబ్బులు ఇస్తేనే పని చేసేది. నా భూమి నా పేరు మీదికి రావాలంటేనే నేను డబ్బులు ఖర్చు పెట్టేది. అది పోనూ పొద్దున పహాణీలో ఉన్న భూమి రాత్రి వరకు మరో రైతుపై ఎక్కించేది. మళ్లీ వీఆర్వో చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. ధరణి వచ్చిన తరువాత స్లాట్ బుక్ చేసుకున్న మరుసటి రోజే రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఒక్కసారి రిజిస్ట్రేషన్ అయ్యిందంటే మళ్లీ నేను వెళ్లి లి ముద్ర వేస్తేనే వేరే వారి పేరుమీద రిజిస్ట్రేషన్ అవుతుంది.

*- గుగులోత్ కూన్యా, రైతు, కుంటకొమ్ము తండా, పాలకుర్తి మండలం*

## ధరణి తీసేస్తే దళారీలు వస్తారు



పాలకుర్తి, నవంబర్ 23 : ధరణి తీసేస్తే మళ్లీ దళారీల రాజ్యం కొనసాగుతుంది. సీఎంగా కేసీఆర్ వచ్చిన తరువాత ధరణి తెచ్చి రైతులను బాగు చేశారు. గతంలో పహాణీ కావాలంటే పట్వారీ ఇంటి చుట్టూ కాళ్లు ఆరిగేలా పది దఫాలుగా తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఊళ్లోని మీ సేవకు పోయి పది రూపాయలు ఇస్తే నిమిషాల్లో చేతికి పట్టా పత్రం ఇస్తాండ్రు. ధరణి ద్వారా గుంట భూమి కూడా వేరే వారి పేరు మీద ఉండదు. భూమి కొన్నా అమ్మినా మండల ఆఫీసుకు పోతే క్షణంలో రిజిస్ట్రేషన్ అవుతుంది. పది హేను రోజుల్లో పట్టా పాస్ బుక్కు ఇంటికి వస్తుంది. కాంగ్రెస్ వస్తే ధరణి తీసివేస్తామంటుంది. ఆదే జరిగితే మళ్లీ రైతులకు కష్టాలు తప్పవు. పైసలు ఇచ్చినోనికే ఒకరి భూమి మరొకరికి చేస్తారు. అదే ధరణి ఉంటే భూమి భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేదు.

*- వంగాల సోమయ్య, రైతు, వల్మిడి, పాలకుర్తి మండలం*



# ప్రజా సంక్షేమమే ధ్యేయం

- అభివృద్ధి చూసి భారీగా చేరికలు..
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కొనసాగుతున్న చేరికల పరంపర
- కండువాలు కప్పి ఆహ్వానించిన అమాత్యుడు



మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో సొంత గూటికి చేరిన గోపాలపురం సర్పంచ్ పెద్ద రామిరెడ్డి

పాలకుర్తి, నవంబర్ 23 : ప్రజా సంక్షేమమే ధ్యేయమని, పాలకుర్తిలో ఎనలేని అభివృద్ధి జరిగిందని, జరిగిన అభివృద్ధికి మరోసారి పట్టం కట్టేందుకే భారీగా చేరికలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యులు, బాధ్యులు, నాయకులు బీఆర్ఎస్‌లోకి వరుసగా క్యూ కడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు సైతం తిరిగి సొంత గూటికి చేరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని గోపాలపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుసుమ సోమిరెడ్డి, సర్పంచ్ పెద్ద రామిరెడ్డి, అనిల్, యాకయ్య, తిరుపతి, మలపాక, సంతోష్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. బమ్మెర గ్రామంలో గుర్రం ఎల్లయ్య, గుర్రం శోభన్‌బాబు, మానుపాటి పోచయ్య, మానుపాటి లక్ష్మి, రవికుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. తీగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మారపల్లి స్వామి, మారపల్లి విజయ్, మారపల్లి ఆంజనేయులు, గణేశ్, దండంపల్లి ప్రణయ్ బీఆర్ఎస్‌లో చేరారు. పెద్దతండా(బీ)కు చెందిన మల్లేశ్‌రాజు, మహేశ్, ప్రవీణ్, నర్సింహా, రాధాకృష్ణ, కాశీ నాగేశ్, ప్రమేశ్, ఉపేందర్, శంకర్, శ్రీకాంత్, రాములు, నవీన్, హుస్సేన్, విజయ్, బానోత్ హరి, సంతోష్, లకావత్ అరవింద్, సురేశ్, లకావత్ ప్రవీణ్, బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి ప్రాంతానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా చేసిన అభివృద్ధికి మద్దతుగా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రంలో మళ్లీ చిమ్మ చీకట్లేనని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. పార్టీని నమ్ముకొని వచ్చిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.

### దయాకర్‌రావు గెలుపు కోసం సిద్దిపేట వాసి ప్రచారం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన వీరాభిమాని జీ మనోహర్ విచిత్ర వేషధారణతో గురువారం పాలకుర్తి మండలంలో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎర్రబెల్లిని గెలిపించాలని కోరారు.

### దయన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి..

**ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు**

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆమె పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం, దయాకర్‌రావు చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పాలకుర్తికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జీడీ సోమయ్య గురువారం మృతి చెందాడు. మృతదేహం వద్ద ఉషాదయాకర్‌రావు నివాళులర్పించారు. కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాలా అదుకుంటామని హామీ ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూఎస్ఏ చైర్మన్ మహేశ్

## పాలకుర్తిలో వ్యాపారికి, ప్రజాసేవకుడికి మధ్య పోరు

- నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలంటే 'ఎర్రబెల్లి' గెలవాలి
- ఎన్నారైల మద్దతు బీఆర్ఎస్‌కే
- ఎన్నారై, బీఆర్ఎస్ యూఎస్ఏ చైర్మన్ మహేశ్ తన్నీరు

తొర్రూరు, నవంబర్ 23 : పాలకుర్తి నియోజకవర్గంలో ఈ ఎన్నికలు ఓ వ్యాపారి కుటుంబానికి, నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవలో నిమగ్నమైన వ్యక్తికి మధ్య పోటీ జరుగుతోందని, ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలంటే నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మళ్లీ గెలవాలని ఎన్నారై, బీఆర్ఎస్ యూఎస్ఏ చైర్మన్ మహేశ్ తన్నీరు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా గురువారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎన్నారైలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దయాకర్‌రావు నాయకత్వంలో పాలకుర్తి రూపు రేఖలు మారాయని తెలిపారు. ఈ ప్రాంతంపై ఎలాంటి అవగాహన లేని ఝాన్సీరెడ్డికి అమెరికా పౌరసత్వం మాత్రమే ఉందని, యశస్వినీరెడ్డి సైతం అమెరికా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుందని గుర్తు చేశారు. పాలకుర్తిలో ఓడిపోతే ఇక్కడి ప్రజలను వదిలి అమెరికాకు ఫ్లైట్ ఎక్కుతారని, దయాకర్‌రావు ప్రజల వెన్నంటే ఉంటాడని గుర్తు చేశారు. పాలకుర్తి ప్రజలకు ప్రస్తుతం సాధించిన అభివృద్ధిని వివరిస్తూ దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్నారైలంతా సీఎం కేసీఆర్, మంత్రి దయన్నకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. సమావేశంలో ఎన్నారైలు శ్రీనివాస్ జక్కిరెడ్డి, భాస్కర్ పిన్న, కిశోర్ లింగారెడ్డి, అభిషేక్, బిందులత, రమేశ్ దేవా, బుచ్చిబాబు, అమృత్, గోపాల్‌కృష్ణ కత్తి, ఫన్నీకుమార్, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, రైతుబంధు సమితి చైర్మన్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు ధరావత్ రాజేశ్‌నాయక్, మాలోత్ కాలు నాయక్, నలమాస ప్రమోద్, దొంగరి శంకర్, ఎర్ర సంపత్, కుర్ర శ్రీనివాస్, భూపతికుమార్, టిక్కునాయక్, విశ్వకాంత్, ఆశయ్య, రమేశ్ పాల్గొన్నారు.

## గులాబీ వనాలవుతున్న గ్రామాలు

**ఇంటింటా విస్తృత ప్రచారం చేపడుతున్న శ్రేణులు**

రాయపర్తి, నవంబర్ 23 : మండలంలోని అన్నిగ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న ఇంటింటా ప్రచారంతో గులాబీ వనమవుతున్నాయి. గ్రామ కమిటీలు, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు ప్రచారంలో పాల్గొంటున్నారు. డప్పుచప్పుళ్లు, మంగళవాయిద్యాలతో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతునారు. మండల కేంద్రంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ గారె నర్సయ్య, ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధుల ప్రచారంలో పాల్గొన్నారు.

### అమాత్యుడి గెలుపు కోరుతూ అయ్యప్పల ప్రచారం

రాయపర్తి మండలంలోని సన్నూరు, జేతురాంతండా జీపీ పరిధిలోని రావులతండాలో మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోరుతూ అయ్యప్ప మాలధారులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సన్నూరు సర్పంచ్ నలమాస సారయ్య సారథ్యంలో వారు ముమ్మర ప్రచారం చేపట్టారు.



రాయపర్తిలో ఓట్లు అభ్యర్థిస్తున్న సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

## అభివృద్ధి ప్రదాత 'ఎర్రబెల్లి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఏఐబీబీజే జాతీయ ప్రధాన కార్యదర్శి పాండు**



మంత్రికి మద్దతు తెలుపుతున్న బేడ బుడగ జంగాలు

తొర్రూరు, నవంబర్ 23 : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని సాయినగర్‌లో బేడ బుడగ జంగాల సంఘం నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా తూర్పాటి పాండు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో బేడ బుడగ జంగాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో కోట్ల విలువ గల భూమిని ఫంక్షన్‌హాల్ నిర్మాణం కోసం బేడ బుడగ జంగాలకు దయాకర్‌రావు అందజేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి బేడ బుడగ జంగాలు మద్దతుగా ఉంటారన్నారు. జంగాలకు దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి జంగాల కులానికి చెందిన కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్ అభినందించారన్నారు. దయన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి సంగీతారవి, నాయకులు పస్తం హుస్సేన్, పస్తం శ్రీనివాస్, కిన్నెర శ్రీనివాస్, వెంకటేశ్, కిన్నెర సురేశ్, సీతారాములు, తూర్పాటి కృష్ణ, సారయ్య, జానకిరామ్, శేఖర్, వెంకన్న, లక్ష్మి, తూర్పాటి రమణ, అలివేలమ్మ, ముత్తయ్య, అచ్చమ్మ, సంజీవ, అల్లం యాకూబ్, సరోజన, చుక్కమ్మ పాల్గొన్నారు.



**దేవరుప్పల : నీర్మాలలో తామంతా కేసీఆర్ బలగమంటూ ఆసరా పింఛనుదారులంతా ఒక్కచోట చేరి బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన దృశ్యం**

## 'ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి'

తొర్రూరు, నవంబర్ 23 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డీ సునీత కోరారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్యాపకులు జినుగు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత నిర్భయంగా, నిష్పాక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ బానోత్‌రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పీ రోహిణి, బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి PUNUKOLLU CHANDRASHEKAR, S/O. GOVARDHAN RAO, గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (4) నాలుగు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

Open plot No. 30 in T.L.P. No. 130/2019/W to an extent of 201.66 Sq.Yards or 168.61 Sq.Mtrs., Out of Sy.No's. 406/1, 406/2, 406/3, 406/2/A, 404/A, 404/A/1, 404/A/1/2/1/అ/1 Situated at Ashwaraopalle Village and Grampanchayath, Raghunathapalli Mandal, Jangaon District. (Previously Warangal District) and Within the Registration District Warangal and Sub-Registrar Ghanpur Station, There is no structure or house in the said sold plot. Boundaries: East: 33 Feet wide Road, West: Plot No. 20, North: Plot No. 29, South: Plot No. 31.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117